స్టేషన్‌ఘన్‌పూర్‌లో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

బీఆర్ఎస్ నేతలపై అక్రమ కేసులకు భయపడం

మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 6 : ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజాసమస్యలను పట్టించుకోవడం లేదని మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీఆర్ఎస్ ప్రశ్నిస్తుంటే మా పార్టీ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేస్తున్నదని విమర్శించారు. మాజీ మంత్రి టీ హరీశ్‌రావు, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ శివునిపల్లి అంబేద్కర్ సెంటర్ నుంచి బస్టాండ్ సమీపంలోనిఅంబేద్కర్ విగ్రహం వరకు బీఆర్ఎస్ శ్రేణులతో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నదని, బీఆర్ఎస్ శ్రేణులపై ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదన్నారు. సంవత్సర కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్, మాజీ జడ్పిటీసీ రవి, మాజీ కూడా డైరెక్టర్ ఏ.కుమార్, మాజీ సర్పంచ్ టీ సురేష్, కుంభం కుమార్, మహేందర్ రెడ్డి, హీరాసింగ్, తాటికొండ రమేశ్, జోగు వినయ్, గుండె మల్లేశ్, అకారపు అశోక్, హీరాసింగ్, గాదె రాజు పాల్గొన్నారు.

నేడు తరిగొప్పులలో ఆటల పోటీలు

తరిగొప్పుల, డిసెంబర్ 6 : ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఈ నెల 7న యువతీ, యువకులకు ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు గ్రామ పంచాయతీలో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. జడ్పీ పాఠశాల మైదానంలో ఖోఖో, వాలీబాల్, కబడ్డీ పోటీలు ఉంటాయని, వీటిని విజయవంతం చేయాలని కోరారు.

చిల్పూరులోని ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ఘనంగా బుగులు వెంకన్న మాస కల్యాణం

చిల్పూరు,డిసెంబర్ 6 : మండల కేంద్రంలోని బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం స్వామివారి మాస కల్యాణం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అర్చకులు ఉత్సవమూర్తులను అలంకరించి వేదమంత్రాలతో అర్చనలు చేశారు. అనంతరం కన్నులపండువగా స్వామివారి కల్యాణం నిర్వహించారు. అనంతరం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు వేంకటేశ్వరుడిని దర్శించుకుని పూజలు చేశారు. మరికొందరు అర్చనలు, అభిషేకాలు కొనసాగించారు. హైదరాబాద్‌కు చెందిన పెరి లక్ష్మణరావు-ప్రభావతి దేవి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో లక్ష్మీ ప్రసన్న, దేవస్థానం చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, జూనియర్ అసిస్టెంట్ మోహన్, అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, పాల్గొన్నారు.

14న లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

జనగామ చౌరస్తా, డిసెంబర్ 6 : జనగామ జిల్లా కోర్టు ఆవరణలో ఈ నెల 14వ తేదీన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సీ విక్రమ్ అన్నారు. శుక్రవారం కోర్టు హాల్‌లో జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి డీ రవీంద్ర శర్మ ఆదేశాల మేరకు లోక్ అదాలత్ నిర్వహణపై పోలీసు అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. విక్రమ్ మాట్లాడుతూ పీఎస్‌ల వారీగా పెండింగ్ కేసులను పరిష్కరించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఈ సుచరిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జీ శశి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కే సందీప, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రవీణ్ కుమార్, సీఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
jobs Apply Now!
★Urgently Required Junior lecturers for Biology and Physics and male warden for Shaheen Junior college at Mulugu X Road, Hanumakonda. Contact Ph: 8374999474.
NTW-326564
SKY ASSOCIATES- WANTED
★Area collection executives, Telecallers,Experience is not required Locations: warangal, Narsampet,wardhannapeta, thorrur,parkal , mulugu,Ghanpur,-Cont 9491465729
NTW-000
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

8న అబాకస్‌పై ఉచిత శిక్షణ

జనగామ చౌరస్తా, డిసెంబర్ 6 : వందేమాతరం స్టూడెంట్ ఫెడరేషన్ (వీఎస్ఎఫ్) ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రంలోని జూబ్లీ గార్డెన్‌లో ఈ నెల 8న ఉదయం 10 గంటలకు అబాకస్‌పై విద్యార్థులకు ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు నిర్వాహకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అడ్లగట్ట గంగాధర్ చారిట బుల్ ట్రస్ట్ సహకారంతో పెన్, పేపర్ సహాయం లేకుండా క్యాలిక్యులేటర్ కన్న వేగంగా విద్యార్థులు లెక్కలను గణించడానికి శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు. అబాకస్‌తో విద్యార్థుల్లో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, లిజనింగ్ స్కిల్స్ అభివృద్ధి చెందుతాయన్నారు. జిల్లాలోని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

నేడు క్రీస్తు జననం నాటిక ప్రదర్శన

జనగామ చౌరస్తా, డిసెంబర్ 6 : జిల్లా కేంద్రంలోని ప్రెస్టన్ స్కూల్ గ్రౌండ్‌లో శనివారం సాయంత్రం 6 గంటలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 60 మంది కళాకారులతో 'క్రీస్తు జననం' నాటిక ప్రదర్శన ఉంటుందని జనగామ బాప్టిస్ట్ పాల సమాజం అధ్యక్షుడు ప్రిసెడెంట్ దేవ సహాయం, కార్యదర్శి నథానియేల్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సౌత్ కొరియాలో క్రీస్తు జననం నాటికపై కళాకారుల బృందం శిక్షణ పొంది రావడం ప్రత్యేకత అని పేర్కొన్నారు. క్రిస్మస్ వేడుకలు ఈ నెలలో నిర్వహిస్తున్న నేపథ్యంలో సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయన్నారు. జిల్లాలోని క్రైస్తవులతో పాటు ప్రజలందరూ సంఖ్యలో హాజరై వీక్షించాలని కోరారు.

తొలి, మలి దశ పోరాటంలో టీఎన్జీవోలే కీలకం

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

టీఎన్జీవోల జిల్లా భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, అధికారులు

జనగామ, డిసెంబర్ 6 (నమస్తే తెలంగాణ) : తెలంగాణ తొలి దశ పోరాటంలో టీఎన్జీవోలే కీలక భూమిక పోషించారు. ప్రభుత్వంలో టీఎన్జీవోలు, ఉద్యోగుల వినతులను పంపించడంలో నేనే ముందున్నా.. వాళ్లే నాకు ఓటేసి రెండుసార్లు పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపించారని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జనగామ మండలం యశ్వంతాపూర్ శివారులో టీఎన్జీవో భవన నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. అనంతరం సత్యసాయి కాన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ టీఎన్జీవో భవన నిర్మాణానికి సీడీఎఫ్‌తోపాటు అవసరమైతే వ్యక్తిగతంగా నిధులు సమకూరుస్తానని హామీ ఇచ్చారు. 17 వేల వీఆర్వోలు, 11 వేల కాంట్రాక్ట్ లెక్చరర్లను పర్మినెంట్ చేయడంలోనూ నేనే ముందుండి కేసీఆర్‌తో చేయించాను, టీఎన్జీవోలు నాదగ్గరకు వస్తే కేసీఆర్‌తో కలిపించి మాట్లాడించేవాడిని అని పేర్కొన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో టీఎన్జీవోల సమస్యలను పరిష్కరించడంలో ముందున్నా, తెలంగాణ ఏర్పాటులో కూడా టీఎన్జీవోలు ముందున్నారని పేర్కొన్నారు. నాలుగు డీఏలు, కొత్త పీఆర్సీ, పెండింగ్‌లో ఉన్న టీఏ, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ అన్నీ పోరాటం లేకుండా రావాలని, అవసరమతే మీ ఉద్యమ అడుగులో అడుగు వేస్తాని స్పష్టం చేశారు.

టీఎన్జీవోస్ భవన నిర్మాణానికి మంత్రి భూమిపూజ

జనగామ మండలం యశ్వంతాపూర్ వద్ద టీఎన్‌జీవోల యూనియన్ జిల్లా కార్యాలయ భవన నిర్మాణానికి శుక్రవారం రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. అంతకుముందు స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి శంకుస్థాపన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్లు రోహిత్‌సింగ్, పింకేశ్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున పూల మొక్కలతో మంత్రి సురేఖకు స్వాగతం పలికారు.

లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల్లో బచ్చన్నపేట, జనగామ, నర్మెట, తరిగొప్పుల మండలాలకు చెందిన 225 మంది లబ్ధిదారులకు మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే పల్లా రాజశేఖర్‌రెడ్డి చేతుల మీదుగా లబ్దిదారులకు చెక్కులు అందజేశారు. ఈనెల 5న ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా నిర్వహించిన స్పోర్ట్స్‌మీట్ కార్యక్రమంలో భాగంగా క్రికెట్ పోటీలో గెలిచిన రెవెన్యూశాఖ బృందానికి మంత్రి సురేఖ మెడల్స్‌తో పాటు కప్పును అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పేర్ని స్వరూప, జనగామ ఆర్డీవో గోపిరాం, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, జనగామ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్, టీఎన్‌జీవోల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ఎం హుసైని(ముజిబ్), జిల్లా అధ్యక్షులు, జేఏసీ చైర్మన్ ఖాజా షరీఫ్, కార్యదర్శి పెండెల శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షుడు రాజా నర్సయ్య, కోశాధికారి హఫీజ్, హనుమకొండ, వరంగల్, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, సిద్దిపేట జిల్లాల అధ్యక్షులు ఆకుల రాజేందర్, గజ్జెల రామ్‌కిషన్, బూరుగు రవి, పాలు రాజు, శ్రీనివాస్, పరమేశ్వర్, కేంద్ర సంఘం నాయకులు కస్తూరి వెంకటేశ్వర్లు, శ్యామ్‌సుందర్, కొండల్ రెడ్డి, ఉమాదేవి, శైలజ, రామునాయక్, లక్ష్మి, ప్రసాద్, మొయిజ్, ఉమ్మడి జిల్లా నాయకులు బైరి సోమయ్య, వేణుగోపాల్, దశరథం, చైతన్య పాల్గొన్నారు.

జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల మేనేజర్‌గా చంద్రశేఖర్‌రెడ్డి

స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 6 : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న వంచ చంద్రశేఖర్ రెడ్డిని జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మేనేజర్‌గా నియమించారు. దీనికి సంబంధించిన వివరాలను రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొదిరిపాక సారంగపాణి శుక్రవారం తెలిపారు. ఈ నెల 7 నుంచి 11వ తేదీ వరకు ఒడిశా రాష్ట్ర రాజధాని భువనేశ్వర్‌లో జరిగే జాతీయ స్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీల్లో రాష్ట్ర జట్టుకు మేనేజర్‌గా వ్యవహరించనున్నారని వారు తెలిపారు. అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా చంద్రశేఖర్‌రెడ్డి ఇప్పటికే పలు జాతీయస్థాయి పోటీలకు న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు.

ఉపాధిహామీ పనుల్లో అక్రమాలుంటే కఠిన చర్యలు

లక్ష్మీపురంలో మాట్లాడుతున్న ఉపాధిహామీ అధికారులు

బచ్చన్నపేట, డిసెంబర్ 6: ఉపాధిహామీ పనుల్లో అక్రమాలు జరిగితే సహించేదిలేదని అడిషనల్ డీఆర్డీవో చంద్రశేఖర్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉపాధిహామీ పథకం సామాజిక తనిఖీలో భాగంగా ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా 26 గ్రామాల్లో బృందం సభ్యులు తనిఖీ చేసిన వివరాలను ప్రజావేదికలో సిబ్బంది వెల్లడించారు. రికార్డుల నిర్వహణ సక్రమంగా లేదని, మస్టర్లలో అధికారుల సంతకాలు లేకుండానే వేలాది రూపాయల బిల్లులు చెల్లించారని ఆడిట్ సిబ్బంది వివరించారు. పలు గ్రామాల్లో కూలీలు ఆదివారం కూడా పని చేసినట్లు గుర్తించారు. క్షేత్రసహాయకుల నిర్లక్ష్యంతో పలువురికి కూలి అందక నష్టపోయినట్లు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. లక్ష్మీపూర్‌లో ఎనిమిది మంది కూలీలు హైదరాబాద్‌లో ఉండగా వారు స్థానికంగా పనిచేసినట్లు బిల్లు చేశారన్నారు. మన్‌సాన్‌పల్లిలో ఓ కూలి వద్ద వారానికి రూ.200 చొప్పున క్షేత్ర సహాయకులు వసూలు చేశారని గుర్తించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీసీ నాగేశ్వర్‌రావు, అడిట్ అధికారులు రాజు, రాజవర్ధన్‌రెడ్డి, బృందం సభ్యులు దత్తు, అశోక్, మానిక, ఏపీవో కృష్ణ పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్య సేవలందించేందుకే 102 వాహనాలు

ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

వాహనాన్ని ప్రారంభిస్తున్న యశస్వినీరెడ్డి

దేవరుప్పుల, డిసెంబర్ 6: గర్భిణులకు 102 అమ్మఒడి వాహన సేవలు ఎంతగానో ఉపయోగపడుతాయని పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశ్వినీరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం 102 వాహనాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం అమ్మఒడి పేర మహిళ గర్భం దాల్చింది మొదలు వైద్యపరీక్షలు, ప్రసూతి వరకు సేవలందిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేటు దవాఖానలకు వెళ్లే అవసరం లేకుండా పేదలకు ఎలాంటి ఖర్చు లేకుండా రాష్ట్ర ప్రభుత్వ వైద్య సేవలు అందిస్తున్నదన్నారు. అనంతరం యశస్వినీరెడ్డి పీహెచ్‌సీని పరిశీలించి రోగులకు, పిల్లలకు అందిస్తున్న వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నల్ల ఆండాళు, మండల వైద్యాధికారి పూజ, కాంగ్రెస్ నాయకులు నల్ల శ్రీరాం, మొల్గూరి రమేశ్, కాసారపు ధర్మారెడ్డి, ఉప్పుల ఉప్పలయ్య, భూక్యా సజ్జన్, తీగల కొండయ్య, అనిల్ పాల్గొన్నారు.

గోపా మండల అధ్యక్షుడిగా పట్టపూరి విజయ్‌గౌడ్

జఫర్‌గఢ్, డిసెంబర్ 6 : గౌడ అఫిషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోషియేషన్ (గోపా) మండల అధ్యక్షుడిగా పట్టపూరి విజయ్‌గౌడ్ ను నియమిస్తున్నట్లు అసోషియేషన్ జిల్లా అధ్యక్షుడు మేకపోతుల ఆంజనేయులు గౌడ్ తెలిపారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఉపాధ్యక్షులుగా ధోరి శ్రీధర్‌గౌడ్, కొడిమాల సురేశ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా మేడిపల్లి శ్రీనివాస్, కార్యదర్శులుగా మొగులగాని సాంబరాజు, మేర్గు రాకేశ్‌ను నియమించారు.

మాట్లాడుతున్న ఆటో యూనియన్ నాయకులు

ఆటోల బంద్‌ను విజయవంతం చేయాలి

జఫర్‌గఢ్, డిసెంబర్ 6 : ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం నిర్వహిస్తున్న ఆటోల బంద్‌ను మండలంలో విజయవంతం చేయాలని ఆటో యూనియన్ మండల బాధ్యులు ఎండీ నజీర్ ప్రజలను కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్ సౌకర్యాన్ని కల్పించడంతో ఆటో డ్రైవర్లకు గిరాకీ లేక ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆటో, ఇతర వాహనాలకు ఇన్సూరెన్స్‌ను ప్రభుత్వమే చేయించాలని కోరారు. ఎన్నికలకు ముందు సీఎం రేవత్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

పలుచోట్ల బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

బచ్చన్నపేట ఠాణాలో బీఆర్ఎస్ నాయకులు

జనగామ చౌరస్తా, డిసెంబర్ 6 : రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ జిల్లా పర్యటన నేపథ్యంలో శుక్రవారం ఉదయం బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి అర్బన్ పీఎస్‌కు తరలించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాల్దె సిద్ధిలింగం మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ వర్ధంతి రోజున రాజ్యాంగం కల్పించిన హక్కులను ఉల్లంఘిస్తూ ప్రతిపక్ష పార్టీ నాయకులను పోలీసులు కుట్రపూరితంగా అరెస్ట్ చేయడం సరైన పద్ధతి కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా తన వైఖరిని మార్చుకోకపోతే ప్రజలే వారికి బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో బీఆర్ఎస్ నాయకులు పానుగంటి ప్రవీణ్, కొండబోయిన రాజు, నర్రా నవీన్, పులి సాయి కృష్ణ, సోషల్ మీడియా ఇంచార్జ్ రోడ్రిక్స్ రాజు ఉన్నారు. సాయంత్రం వీరిని విడుదల చేశారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే టీ హరీశ్‌రావు, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అరెస్టుకు నిరసనగా శుక్రవారం హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై చేపట్టిన నిరసనకు వెళ్తున్న మండలంలోని బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో విపలమైందని ఆరోపించారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలని మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి డిమాండ్ చేస్తుంటే అక్రమంగా అరెస్టు చేయడం పిరికివారి చర్యగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, పట్టణ అధ్యక్షులు గంధమల్ల నరేందర్, కేసిరెడ్డిపల్లి మాజీ ఎంపీటీసీ కన్నాల వేణుగోపాల్, నాయకులు వడ్డేపల్లి యాకంరెడ్డి, సోషల్ మీడియా టౌన్ ఇన్‌చార్జి కర్రె సురేశ్, దేవర కొండ కాంత్రికుమార్ ఉన్నారు.

నూతన వధూవరులకు బీఆర్ఎస్ నాయకుల ఆశీర్వాదం


సాగర్ వివాహానికి హాజరైన బీఆర్ఎస్ నాయకులు

దేవరుప్పుల, డిసెంబర్ 6: మండలంలోని చౌడూరుకు బీఆర్ఎస్ యువజన నాయకుడు మంద సాగర్ వివాహం కోలుకొండలోని చందనా గార్డెన్‌లో శుక్రవారం జరిగింది. వేడుకలకు మండలంలోని బీఆర్ఎస్ నాయకులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లా సుందరరాంరెడ్డి, బస్వ మల్లేశం, మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, చింత పరశురాములు, పానుగంటి కృష్ణ, ఇనుమలు యాదగిరి, అరుణ్, శేఖర్, తరుణ్, శివ, భాను పాల్గొన్నారు.

ఐకేపీ సెంటర్‌లో ధాన్యం చోరీ

చిల్పూరు, డిసెంబర్ 6 : మండంలోని మల్కాపూర్ ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రంలో గురువారం రాత్రి గ్రామానికి చెందిన భోగం రాజయ్య ధాన్యం చోరీ జరిగింది. వారం రోజుల క్రితం ధాన్యాన్ని ఐకేపీ సెంటర్‌కు రైతు తీసుకొచ్చి ఆరబోశారు. ఈ నేపథ్యంలో గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధాన్యాన్ని చోరీ చేశారని బాధితుడు తెలిపారు. ప్రభుత్వం సాయం అందించాలని కోరారు.

రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌కు వివిధ సంఘాల నివాళి

పాలకుర్తిలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

జనగామ చౌరస్తా, డిసెంబర్ 6 : భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు శుక్రవారం జిల్లాలో ఘనంగా జరిగాయి. తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం, కరెన్సీపై అంబేద్కర్ ఫొటో సాధన సమితి, ఎమ్మార్పీఎస్, మాల మహానాడుతో పాటు పలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహనీయుడు చూపిన మార్గంలో పయనించాలని వక్తలు కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కన్నారపు శివశంకర్, ఎండబట్ల భాస్కర్, కాసాని ఉపేందర్, మచ్చ కుమార్, ఉపేందర్, మణి కుమార్, సుధాకర్, ఆశిశ్, ఊడ్గుల నర్సింహులు, తిప్పారపు విజయ్, పులి శేఖర్, బొట్ల రమేశ్, పానుగంటి ప్రవీణ్, నర్రా నవీన్, మిద్దెపాక స్టాలిన్ పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలి

అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహాన్ని అలంకరించకుండా అవమానపర్చిన మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లుపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఇండియన్ కరెన్సీపై అంబేద్కర్ ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షుడు జేరిపోతుల పరశురామ్ డిమాండ్ చేశారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి : మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, ఎఫ్ఎస్‌సీఎస్ బ్యాంక్ చైర్మన్ బొబ్బల ఆశోక్‌రెడ్డితో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతోనే ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు మైనార్టీలకు న్యాయం జరిగిందన్నారు. మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్ల య్య, జడ్పీ మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ మదార్, కటారి పాపారావు, కారుపోతుల వేణు, ధరావత్ యా కూబ్ నాయక్, బానోత్ మహేందర్, లకావత్ వెంకట్, బొలగాల శ్రీనివాస్, లకావత్ నాగరాజు, నారాయణ, పసుల వెంకట్, మోకాటి ఎల్లయ్య పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

జఫర్‌గఢ్, డిసెంబర్ 6 : మండలంలోని తిమ్మంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు మంద జస్వంత్, లకావత్ దీపికా, మాచర్ల రిశిత రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో విద్యార్థులను హెచ్ఎం దామెర శారోన్, పీడీ హరిత, ఉపాధ్యాయులు అభినందించారు. హెచ్ఎం శారోన్ మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడల్లో వీరు ఉత్తమ ప్రతిభ ప్రదర్శించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. రానున్న రోజుల్లో జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యాయమ ఉపాధ్యాయురాలు హరిత పాల్గొన్నారు.

'ఆరు గ్యారెంటీలతో మోసగించిన కాంగ్రెస్'

పాలకుర్తి, డిసెంబర్ 6: ఆబద్ధాలకు మారుపేరు కాంగ్రెస్ అని బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో బీజేపీ పోరుసభను పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు లేగా రాంమోహన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ధర్మారావు మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో గద్దెనెక్కిన సీఎం రేవంత్ రెడ్డి ఏడాది పాలనలో ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో పోలీస్ పాలన నడిపిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాపాలన ఉత్సవాల పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం కోట్లాది రూపా